క్లుప్తంగా

డీసీపీని కలిసిన దళిత సంఘ నాయకులు



జనగామ: ఉత్కృష్ట–2025 సేవా పతకానికి ఎంపికైన డీసీపీ రాజమహేంద్ర నాయక్‌ను బుధవారం దళిత సంఘాల నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జేరిపోతుల పరుశరామ్, జాతీయ సలహాదారు మల్లిగారిరాజు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి బొట్ల శేఖర్, అంబేడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు తిప్పారపు విజయ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీ



జనగామ: ఇటీవల జారిపడి చికిత్సపొంది హైదరాబాద్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని బుధవారం భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సౌండ్ సిస్టం బహూకరణ



స్టేషన్‌ఘన్‌పూర్: తాటికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన కొడ రాజేందర్ తన స్వంతంగా పాఠశాలకు రూ.40వేల విలువైన సౌండ్ సిస్టమ్‌ను బహూకరించారు. ఈ మేరకు పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో హెచ్‌ఎం లింగమూర్తి మాట్లాడారు. పాఠశాల విద్యార్థుల కోసం సౌండ్ సిస్టమ్‌ను బహుకరించిన రాజేందర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. దాత కొడ రాజేందర్, ఏఏపీసీ చైర్మన్ బేతి మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చిల్పూరు: ఉచిత వైద్య శిబిరాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి చుక్క లింగయ్య అన్నారు. లింగంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో హైదరాబాద్‌లోని మాల్లారెడ్డి నారాయణ మల్టి స్పెషాలిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. పంచాయతీ, కారోబార్ నర్సింహులు డాక్టర్లు వంశీకృష్ణ, విరాట్, హేమంత్, వినేష్, ప్రతిభ, లక్ష్మి, ముభశీర బన్ను, అనికెట్, ప్రణవ్, సమీర, లక్ష్మిప్రియ, రాంబాబు పాల్గొన్నారు.

ఆదర్శ ఉపాధ్యాయురాలు



కుమారుడిని పాఠశాలలో చేర్పిస్తున్న మమత

బచ్చన్నపేట: తాను పనిచేస్తున్న పాఠశాలలోనే తన కుమారుడిని చేర్పించి పలువురికి ఆదర్శంగా నిలిచింది ఆ ఉపాధ్యాయురాలు. బచ్చన్నపేట మండలం దుబ్బగుంటపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న మమత 2024 డీఎస్సీలో ఉద్యోగం పొందారు. తను పనిచేస్తున్న పాఠశాలలోనే తన కుమారుడికి అడ్మిషన్ తీసుకున్నారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే అత్యుత్తమ నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, అందుకే ప్రభుత్వ పాఠశాలలో చేర్పించానన్నారు.

ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలి



జనగామ రూరల్: ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మార్చాలని అమ్మ ఫౌండేషన్ భగత్ సింగ్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు మంతెన మణికుమార్ కోరారు. బుధవారం పట్టణంలోని సంజయ్‌నగర్‌లోని భగత్‌సింగ్ చౌక్ వద్ద ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. మూలమలుపు వద్ద ట్రాన్స్‌ఫార్మర్ కిందికి ఉండటంతో ప్రజలు ప్రమాదాలబారిన పడే అవకాశం ఉన్నందున విద్యుత్ అధికారులు వెంటనే మార్చాలన్నారు. భగత్ సింగ్ యూత్ సభ్యులు అమ్మ ఫౌండేషన్ టీం పండుగ నరేష్, నల్ల వినోద్, ఎండి అజీద్, యాకస్వామి, భేతి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై మురుగు నీరు

● డ్రెయినేజీ నిర్వహణ అధ్వానం



రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీరు

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని మురుగు కాల్వల నిర్వహణ అధ్వానంగా ఉంది. సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంల సమీపంలో పెట్రోల్ బంక్ సమీపంలో సైడ్ డ్రెయినేజీలో పూడిక తీయకపోవడంతో మురుగు నీరు డ్రెయినేజీ నిండి రోడ్డుపై ప్రవహిస్తుంది. దుర్వాసన వెదజల్లుతుండటం, దోమల వ్యాప్తితో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పందించి మట్టితో నిండిన డ్రెయినేజీ పూడిక తీయాలని స్థానికులు కోరుతున్నారు.

బుగులు వెంకన్నకు ప్రత్యేక పూజలు



ఆలయం ఎదుట గ్రూపు సభ్యులు

చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో బుధవారం ఆలయ ధర్మకర్త గోలి రాజశేఖర్ గుప్త ఆహ్వానం మేరకు హైదరాబాద్‌కు చెందిన ఓం ఆదిత్యాయనమః గ్రూపు సభ్యులు 40 మంది దర్శించుకున్నారు. గ్రూపు సభ్యులు శ్రీలక్ష్మి, విజయ, సువర్ణ, శ్రీదేవిల ఆధ్వర్యంలో ఆలయానికి చేరుకోగానే ఆలయ ఈఓ లక్ష్మిప్రసన్న, చైర్మన్ శ్రీధర్ రావుల సమక్షంలో అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారికి స్వామివారి కండువాలతో పాటు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అలాగే వైభవంగా స్వామివారి వార కల్యాణం నిర్వహించారు. ధర్మకర్తలు గణగోని రమేష్, తాళ్లపల్లి బుచ్చయ్య, రత్నాకర్‌రెడ్డి, చల్ల వెంకటరమణాదేవి, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



స్పోర్ట్స్ దుస్తులు పంపిణీ చేస్తున్న భాస్కర్‌రెడ్డి

బచ్చన్నపేట: విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఉన్నత స్థాయికి ఎదగాలని ఇన్‌స్పెక్టర్ ఎం.భాస్కర్‌రెడ్డి సూచించారు. మండలంలోని పోచన్నపేట గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులకు బుధవారం స్పోర్ట్స్ దుస్తులు, అసెంబ్లీ నిర్వహణకు మైక్‌సెట్‌ను బహుకరించారు. అనంతరం సైబర్ సెక్యూరిటీ, డ్రగ్స్ వినియోగంపై కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డీపీఎల్‌ఎన్ మూర్తి,బాలరెడ్డి, ఉపాధ్యాయులు ఝాన్సీ, రత్నాదేవి, గిరీష్, మంజుల, అంజయ్య, రాజకుమార్, శశిధర్ రాజు, శిరీష, కరుణాకర్, నాగేశ్వర్ పాల్గొన్నారు.

‘బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి’



సమావేశంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

పాలకుర్తి టౌన్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం దర్దేపలి గ్రామంలో జలగం అంజయ్య అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 420 హామీల్లో ఏ ఒక్కటి నెరవేరలేదన్నారు. ఇమ్మడి ప్రకాష్, మెరుగు పెద్దపురం, ధరావత్ బాలునాయక్, వాసు నాయక్, గిరగాని సమ్మయ్య, గూడ రాఘావులు, ఘనపూరం సురేష్, తాడెం రవి, జిట్టబోయిన రమేష్, ఇంతల కృష్ణమూర్తి, అనిల్, హరికృష్ణ, యాకయ్య పాల్గొన్నారు.

జాతి పునర్నిర్మాణానికి ఏబీవీపీ వెన్నెముక



జనగముట్లాడుతున్న పుల్ల కల్యాణి



ఏబీవీపీ జెండా ఆవిష్కరణలో నాయకులు

● రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పుల్ల కల్యాణి

జనగామ రూరల్: జాతి పునర్నిర్మాణానికి వెన్నెముక ఏబీవీపీ అని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పుల్ల కల్యాణి అన్నారు. బుధవారం ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కన్వీనర్ గుంటుపల్లి కార్తీక్ అధ్యక్షతన జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశంలో శీలమైన, ప్రభావశీలమైన విద్యార్థి ఉద్యమం ఏబీవీపీ అన్నారు. సంఘటనాత్మకమైన కార్యాచరణకు పునాది వేసిన యశ్వంతరావు, దత్తాజీ గౌరిశంకర్లను స్మరించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల సమకాలీన పరిస్థితులు, సమాజంలోని అనేక విషయాలపై అవగాహనతో స్పందిస్తూ, పరిష్కారాలను చూపేవిధంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర నాయకులు తోట హృతిక్ సాయి, పట్టణ కార్యదర్శి దేశ గాని సాయి, గణేశ్, నితీష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు

విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి


కొడకండ్ల: విద్యార్థుల్లో జాతీయ భావాలు నింపుతూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏబీవీపీ కృషి చేస్తుందని మండల కన్వీనర్ సున్నపోజు విశ్వాస్ అన్నారు. మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఏబీవీపీ 77వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. స్వామి వివేకానంద, అంబేడ్కర్, భగత్‌సింగ్‌ల ఆశయాలకను గుణంగడ్కేబీవీపీ పనిచేస్తుందని, విద్యార్థులు తమ వంతు భాగస్వామ్యం వహించాలని కోరారు. రాహుల్, మహేష్, సోమన్న, గణేష్, సోహెల్, అజయ్, సన్మాన్, సాత్విక్,అజయ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ఆర్థికసాయం

దేవరుప్పుల: పెద్దమడూరు గ్రామానికి చెందిన కర్రె యాకయ్య మృతి చెందాడు. కాగా, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బండారి రాములు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల సాయం అందజేశారు. కర్రె ఉప్పలయ్య, దండబోయిన కుమార్, ఆకవరం కృష్ణారెడ్డి, చంద్రగిరి సంపత్, జోగు మహేందర్, కర్రె కిష్టయ్య, నర్సయ్య తదితరులు ఉన్నారు.

జీఓ 282ను రద్దు చేయాలి



తరిగొప్పుల: కార్మికుల పని గంటలను పెంచుతూ కాంగ్రెస్ పార్టీ జారీ చేసిన జీఓ282ను వెంటనే రద్దు చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు సాంబారి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీఓ కాపీని దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రామచంద్రం, రాంనారాయణ, జల్లి సిద్ధిరాములు, రాజకొంరయ్య, శ్రీనివాస్, భిక్షపతి, సతీష్, కనుకయ్య, స్వరూప, దినాకర్, యాదలక్ష్మి, మధు, తదితరులు పాల్గొన్నారు.

నియామకం

కొడకండ్ల: బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా మండలకేంద్రానికి చెందిన ఉప్పల మహేష్ బుధవారం నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ మండలంలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకం కోసం సహకరించిన జిల్లా, నియోజకవర్గ, మండల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బియ్యం అందజేత

నర్మెట: మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ రమేష్ తల్లి లక్ష్మి మృతి చెందగా డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి 50 కిలోల బియ్యాన్ని అందించారు. బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. భాగ్యలక్ష్మి, రాజేష్, తిరుపతి, మహేష్, భిక్షపతి ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల..

మండల కేంద్రంలో మృతి చెందిన బండ లక్ష్మి, పులి మల్లమ్మ కుటుంబ సభ్యులకు బీఆర్‌ఎస్ నాయకులు 50 కిలోల చొప్పున బియ్యాన్ని అందజేశారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, మాజీ సర్పంచ్ ఆమెడపు కమలాకర్, టౌన్ అధ్యక్షులు నక్కల రవి యాదవ్‌లు బియ్యాన్ని అందించారు వీరి వెంట రామస్వామి, శ్రీనివాస్, సుదాకర్, మహేందర్, కుమార్, మల్లేష్ పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



జనగామ: ఎన్పీడీసీఎల్ ఎదుట మాట్లాడుతున్న 327 యూనియన్ కార్యదర్శి నరేందర్‌రెడ్డి



లింగాలఘణపురం: ర్యాలీ తీస్తున్న నాయకులు



దేవరుప్పులలో..



జఫర్‌గఢ్‌లో..



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..



పాలకుర్తి: తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సీపీఐఎంఎల్ లిబరేషన్ నాయకులు



రఘునాథపల్లి: సీఐటీయూ ఆధ్వర్యంలో..



జనగామ రూరల్: సమ్మెకు మద్దతు తెలుపుతున్న జర్నలిస్టులు



పాలకుర్తి టౌన్: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



బచ్చన్నపేటలో..

సాక్షి నెట్‌వర్క్: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా వామపక్ష, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉద్యమాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా, సమ్మెకు పలు సంఘాలు మద్దతు తెలిపాయి.

ఓటు హక్కు తప్పనిసరి

● ఆర్డీఓ గోపీరామ్‌నాయక్



మాట్లాడుతున్న ఆర్డీఓ గోపీరామ్‌నాయక్

నర్మెట: 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు హక్కును కలిగి ఉండాలని, ఆయా గ్రామాల బీఎల్‌ఓలు ఆ దిశగా వారిని చైతన్యం చేయాలని జనగామ ఆర్డీఓ గోపీరామ్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సెకండరీ పాఠశాలలో నిర్వహించిన నర్మెట, తరిగొప్పుల మండలాల బీఎల్‌ఓల శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్లు మోహిసిన్, మహిపాల్‌రెడ్డి, డీటీ వేణు, ఎంఆర్‌ఐ సాయిబాబ, ట్రెయినర్లు నీలం వేణు, సురేందర్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్లు, బీఎల్‌ఓలు పలువురు పాల్గొన్నారు.

సామాజిక సేవలో మహిళలు ముందుండాలి



పెద్దమడూరు హైస్కూల్‌లో తీసిన ఇంకుడు గుంతలు

మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మమత

దేవరుప్పుల: సామాజిక సేవలో మహిళలు ముందుండాలని మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పులిపంపుల మమత పిలుపునిచ్చారు. బుధవారం మండంల కేంద్రంతోపాటు ఊరూరా ఇందిర మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఐకేపీ సిబ్బంది, వీఓలు కలిసి స్వయం సహాయక సంఘాల పురోగతి, సామాజిక సేవల్లో అమ్మ ఆదర్శ బడి, నీటిని ఒడిసి పట్టేందుకు ఇంకుడు గుంతల నిర్మాణ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ, కుటుంబ ఆర్థికాభివృద్ధికి పాటుపడుతున్న మహిళలు మిగితా రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం పలు గ్రామాల్లో పలు విభాగాల్లోని ఆదర్శ మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఐకేపీ ఏపీఎం వెంకట్ రెడ్డి, చందన మండల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శారద, ఆయా క్లస్టర్ సీసీలు, వీఓఎలు, వీఓ ప్రతినిధులు, ఉపాధ్యాయులతోపాటు తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రాధాన్యత

రఘునాథపల్లి: మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అందజేస్తోందని జిల్లా కాంగ్రెస్ నాయకుడు గాదె మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో క్రాంతి, స్ఫూర్తి,శ్రీనిధి, ప్రణీత, వనిత గ్రామైఖ్య సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మహిళా శక్తి సంబరాలలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐకేపీ సీసీ ఎల్లస్వామి, వివోఏలు మినుమల పద్మావతి, ఎండి షరీఫా, బేగం కీర్తన, లక్ష్మి, శశికళ, మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

బచ్చన్నపేట: మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఆర్థికంగా ఎదగాలని రచనా మండల సమైఖ్య అధ్యక్షురాలు పచ్చిమడ్ల రేణుక అన్నారు. లింగంపల్లి, పోచన్నపేట గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి ఉత్సవాలను నిర్వహించారు. ఏపీఎం నాగేశ్వర్ రావు, సీసీలు , జీపీకార్యదర్శులు పాల్గొన్నారు.

మహిళలను కోటీశ్వర్లును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

పాలకుర్తి టౌన్: మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీడీఓ ఎస్.రవీందర్ అన్నారు. శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి మండల సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళ శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మార్కెట్ చైర్‌పర్సన్ మంజుల, ఎంపీఎం పిట్టల నరేందర్, మండల సమాఖ్య అధ్యక్షురాలు గునిగంటి భాగ్యలక్ష్మీ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

పాలకుర్తి టౌన్: పాలకుర్తి ఎంపీడీఓగా ఎస్ రవీందర్ బుధవారం బ్యాధతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీఓగా పని చేసిన రాములు యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీపై వెళ్లగా, పాలకుర్తి ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటిండెంట్‌గా పనిచేస్తున్న రవీందర్ ఎండీఓగా బాధ్యతలు స్వీకరించారు.

అఖండ దీపారాధనకు ఏర్పాట్లు పూర్తి

చిల్పూరు: ఫత్తేపూర్ పంచాయతీ పరిధిలోని బండలగట్టు శివగిరిశివగంగేశ్వరి ఆలయంలో నేడు(గురువారం) పౌర్ణమిని పురస్కరించుకుని జ్యోతి స్తంభం వద్ద అఖండ దీపాదాధనకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ నిర్మాణ దాత, అర్చకుడు వేల్పుల లక్ష్మిగట్టయ్య తెలిపారు. ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న పనులను ఆయన బుధవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జ్యోతి స్వరూపుడైన శివయ్యకు పున్నమి రోజు సాయంత్రం 5 గంటల నుంచి అఖండ దీపారాధన చేయడం జరుగుతుందని అందుకు శివయ్య భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

సిద్ధప్ప వరకవి జయంతి వేడుకలు

జనగామ రూరల్: సిద్ధప్ప వరకవి జయంతి వేడుకలను జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. వరకవి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా హిందూ కుమ్మర శాలివాహన ప్రజాపతి సంఘం అధ్యక్షుడు జివిలికపల్లి నరహరి, ప్రజాపతి గౌరవ అధ్యక్షుడు దాసారం కృష్ణమూర్తి, ప్రజాపతి ప్రధాన కార్యదర్శి యాదగిరి పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని యువకుడి మృతి



యువకుడి మృతదేహం

రఘునాథపల్లి: ప్రమాదవశాత్తు రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని యువకుడు మృతి చెందిన సంఘటన రఘునాథపల్లి రైల్వే స్టేషన్ సమీపంలోని వెంకటాయపాలెం ట్రాక్‌పై బుధవారం చోటు చేసుకుంది. జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ రమణారెడ్డి, కానిస్టేబుల్ నరేష్ కథనం ప్రకారం ..మృతుడి వయస్సు (35), శరీరంపై ఎరుపు గీతల టీషర్ట్, ఎడమ చేతికి కడెం , రెండు చేతులకు పచ్చ బొట్లు కలిగి ఉన్నాడు, మృతుడి వద్ద ఎటువంటి ఆదారాలు లభించలేదు. మృతుడి వివరాలు తెలిసిన వారు సంప్రదించాలని వారు కోరారు.

హత్య కేసులో నలుగురు నిందితుల రిమాండ్

లింగాలఘణపురం: మండలంలోని ఏనెబావి శివారు పిట్టలోనిగూడెంలో సోమవారం అర్ధరాత్రి భర్తను హత్య చేసిన కేసులో నలుగురి నిందితులను బుధవారం రిమాండ్ చేసినట్లు సీఐ శ్రీనివాసురెడ్డి తెలిపారు. హతుడు కనకయ్య తల్లి చిన్నమ్మలక్ష్మి ఫిర్యాదు మేరకు కాల్వ శిరీష అలియాస్ చొక్కమ్మ, కాల్వ గౌరమ్మ, గుగులోత్ జనార్దన్, గుగులోత్ శ్రీనివాసులను అరెస్టు చేసి న్యాయమూర్తి శశి ముందు ప్రవేశపెట్టగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు సీఐ వివరించారు.

వేతనాలు రాలేదని సమావేశం బహిష్కరణ



వినతి పత్రం అందజేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు

రఘునాథపల్లి: మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం జరగాల్సిన వారాంతపు సమావేశాన్ని మండలంలోని ఫీల్డ్‌అసిస్టెంట్లు మూకుమ్మడిగా బహిష్కరించారు. ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులుకు ఫీల్డ్ అసిస్టెంట్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల మండల అధ్యక్ష, కార్యదర్శులు కుంట రవి, మంతపురం యాదగిరి మాట్లాడుతూ మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబాలు గడవక, ఫీల్డ్‌లో తిరిగేందుకు బండ్లలో పెట్రోల్ పోసుకోని స్థితిలో ఉన్నామని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు ప్రతి నెల సక్రమంగా అందజేయాలని, కనీస వేతనం రూ.18 వేలు, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వాతాల ఆగయ్య, గ్యార నాగరాజు, రాజయ్య, హేమలత, లక్ష్మి, శ్రీనివాస్, మురళీధర్, రవి, లక్ష్మీనారాయణ ఉన్నారు.

కాంగ్రెస్ హయాంలో స్థానిక సంస్థల నిర్వీర్యం

బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు సుందర్‌రామిరెడ్డి



సమావేశంలో సుందర్‌రామిరెడ్డి

దేవరుప్పుల: స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి విమర్శించారు. బుధవారం మండలంలోని చౌడూరులో అప్పిరెడ్డిపల్లె, పడమటితండా గ్రామాల నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ హయాంలోనే రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చెందే క్రమంలో నియోజకవర్గాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమగ్రాభివృద్ధి చేశారన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా పంచాయతీ, మండల పరిషత్ ఎన్నికల నిర్వహించడంలో రేవంత్ రెడ్డి సర్కారు వైఫల్యం చెందిందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్, మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న, ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ కోతి ప్రవీణ్, బస్వ మల్లేషమ్, ఇనుముల రంగయ్య, రవి, హన్మంతు, శోభన్, శ్రీశైలం, పి సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.